నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం15
మే 2024
పేజీలు 4
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# కంగారు పుట్టిస్తున్న క్రాస్ ఓటింగ్

-క్రాస్ ఓటింగ్ పై ఆరాలు -

-కాంగ్రెస్ ఓట్ల పై కంగారు

-నియోజకవర్గాల్లో స్వంత సర్వేలు

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ ) సార్వత్రిక ఎన్నికల్లో జిల్లా లో క్రాస్ ఓటింగ్ జరిగిందని పోటీలో ఉన్నా అభ్యర్థులు కంగారు పడిపోతున్నారు. నమూనా బ్యాలెట్ లు పంచిన మొదటి ఓటు ఎం. పి. కి, రెండో ఓటు ఎం. ఎల్. ఏ. కి అనే విషయం ప్రజల్లోకి తీసుకొని పోవడం లో అన్నీ రాజకీయ పార్టీ లు విఫలమైనాయి. దీంతో ఓటర్లు తికమక పడి క్రాస్ ఓటింగ్ చేసి ఉంటారనే భయం అభ్యర్థులను పట్టి పీడిస్తుంది.**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో ని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో సోమవారం ఎన్నికల పోలింగ్ పూర్తి అయింది. పోలింగ్



శాతం 80కు పైగా చేరి పోయింది. పోలింగ్ శాతం పెరగడం దీనికి సంకేతమని అభ్యర్థులు తలలు పట్టుకుంటూ ఉంటే క్రాస్ ఓటింగ్ జరిగిందనే వార్త అభ్యర్థులను నిద్ర పోనియడం లేదు.

**క్రాస్ ఓటింగ్ పై ఆరా.......**

క్రాస్ ఓటింగ్ జరిగిందనే విషయం తెలియడం తో కూటమి అభ్యర్థులు, వైస్సార్సీపీ అభ్యర్థులు ప్రతి నియోజకవర్గం లో ఆరా తీయడం ప్రారంభించారు. రెండు పార్టీ ల అభ్యర్థులు ఓటర్లు కు డబ్బు పంపిణీ చేశారు. దీంతో ఓటర్లు ఇద్దరి నుంచి డబ్బులు తీసుకొన్నాము కాబట్టి చెరో ఒక ఓటు వేయాలని భావించినట్లు తెలిసింది. ఇక్కడే పోటీ లోని అభ్యర్థులకు చిక్కు వచ్చి పడింది. మొదటి ఓటు పార్లమెంట్ కు, రెండో ఓటు అసెంబ్లీ కి ఉండటం తో ఓటర్లు తమ ఓటును ఏవిదంగా బదిలీ చేశారో అర్థం కాక అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు. క్రాస్ ఓటింగ్ ఎవరి కొంప ముంచుతుందో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు.

**స్వంత సర్వేలు...........**

జిల్లా లోని ఎనిమిది నియోజకవర్గాల్లో విజయఅవకాశాలపై, క్రాస్ ఓటింగ్ పై కూటమి అభ్యర్థులు, వైస్సార్సీపీ అభ్యర్థులు స్వంతం గా సర్వేలు చేయిస్తున్నట్లు సమాచారం. తమకు అత్యంత ఆప్తులు, కొందరు తెలిసిన పత్రికా విలేకర్ల తో సర్వే టీమ్ లు ఏర్పాటు చేసి తమ తమ నియోజకవర్గాల్లో పరిస్థితులు పై సర్వేలు ప్రారంభించినట్లు సమాచారం

**కాంగ్రెస్ ఓట్ల పై కంగారు........**

జిల్లా లోని ఎనిమిది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు పడే ఓట్ల పై కూటమి, వైస్సార్సీపీ అభ్యర్థులు కంగారు పడుతున్నారు. వైస్సార్సీపీ లో ఉన్నది అందరూ కాంగ్రెస్ పార్టీ వాళ్లేనని ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థులకు ఓట్లు పడితే వైస్సార్సీపీ కే నష్టం అని తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు చెబుతున్నారు. తమ పార్టీ ఓట్లు చీలే ప్రశ్న లేదని వైస్సార్సీపీ చెబుతున్న వారికి ఆందోళన గానే ఉంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొప్పుల రాజు గతం లో జిల్లా కలెక్టర్ గా పని చేశారు. జిల్లా వ్యాప్తం గా కొప్పుల రాజు కు మంచి పేరు ఉంది. తన పని చేసిన కాలం లో అందరికి మంచి చేశారనే ప్రచారం కూడా ఉంది. దీంతో ఆయన కు మంచి ఓట్లు కూడా పడుతాయనే ప్రచారం కూడా ఉంది. పార్లమెంట్ అభ్యర్థులు వైస్సార్సీపీ నుంచి వేణుంభాక విజయసాయి రెడ్డి, తెలుగుదేశం కూటమి అభ్యర్థి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొప్పుల రాజు కు లక్షకు పైగా ఓట్లు వస్తాయని అంచనా. ఈ ఓట్లు ప్రధాన పక్షాల అభ్యర్థులలో ఎవరికి షాక్ ఇస్తాయని విషయం పై చర్చలు జరుగుతున్నాయి.

# స్ట్రాంగ్ రూమ్ లకు చేరిన ఈవీఎంలు.













## స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ట బందోబస్తు

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**రాజకీయ పార్టీల ప్రతినిధులు,ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో ఈవియంలు, ఎన్నికల స్టాట్యూటరీ మెటీరియల్స్ ను స్ట్రాంగ్ రూమ్స్ లో పటిష్ట బందోబస్తు మధ్య మంగళవారం భద్రపరిచారు. సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా ఈనెల 13న పోలింగ్ ప్రక్రియ ముగియడంతో నెల్లూరు పార్లమెంటు, 8 నియోజక వర్గాలకు సంబందించిన ఈవీఎం లు, స్టాట్యూటరీటరీ కవర్లు తో పోలింగ్ అధికారులు, సిబ్బంది ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన రెసీప్షన్ సెంటర్ కు చేరుకున్నారు. పోలింగ్ పూర్తి అయిన అనంతరం కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు, పోలింగ్ మెటీరియల్ ను కనుపర్తిపాడు లోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకోగా, ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలు ప్రత్యేక కంటైనర్లలో ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలకు తరలించారు. ఎన్నికల సాదారణ పరిశీలకులు,రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేసి స్ట్రాంగ్ రూముల్లో పటిష్ట బందోబస్తు మధ్య భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ సోమవారం రాత్రి నుండి మంగళవారం స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచే వరకు అక్కడే వుండి పర్యవేక్షించారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బదూరియా,కె . జ్యోతి జిల్లా కలెక్టర్ హరి నారాయణన్, కోవూరు, కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు సిటీ, సేదుమాధవన్, విద్యాధరి, శీనానాయక్, మధులత, వికాస్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షమలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు,ఎలక్షన్ మెటీరియల్ స్ట్రాంగ్ రూమ్స్ లో భద్రపరిచి సీల్ చేసి,స్ట్రాంగ్ రూమ్స్ లో విద్యుత్ సరాఫరా కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ .లవన్న, డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం15 మే 2024

# ఘనంగా మాలేపాటి జన్మదిన వేడుకలు




### శుభాకాంక్షలు తెలిపిన పలువురు టిడిపి నాయకులు

**కావలి మేజర్ న్యూస్:** కావలి మాజీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు 60వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మనవ రవిచంద్ర, మాలేపాటి మాట్లాడుతూ, కావలి తెలుగుదేశం పార్టీ అభిమాన స్థితిలో ఉన్నప్పుడు నన్ను కావలి ఇన్ టిడిపి ఇన్చార్జిగా నియమించారు అనంతరం వైసిపి ప్రభుత్వం టిడిపి పై చేస్తున్న దాడులకు కార్యకర్తలు భయపడి ఉన్నప్పుడు నేను అండగా ఉండి భరోసా కల్పించడం జరిగింది అనంతరం ఏ సమస్య వచ్చినప్పటికీ టిడిపి కార్యకర్తకు ఏ సమస్య వచ్చినప్పటికీ ధైర్యంగా నిలబడి ఎదుర్కోవడం జరిగిందని ఈరోజు వారు అంచలంచలుగా ఎదిగి వేలమందిగా తెలుగుదేశం పార్టీ అభిమానుల గుండెల్లో నిలిచిపోయిన అని వారు ఈరోజు నా జన్మదిన సందర్భంగా నాపై వారు చూపిన అభిమానం మరువలేనిదని కావలి నియోజక వర్గ ప్రజలకు ఏ అవసరం వచ్చినప్పటికీ కూడా నేను ఎన్డీఏ కావలి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మరియు బీదా రవిచంద్ర ముగ్గురు సహకారంతో కావాలని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని అలాగే కావలి అభివృద్ధి పనులైన తుమ్మలపెంట రోడ్డు అలాగే వైకుంటపురం ఫ్లై ఓవర్ బ్రిడ్జి, త్రాగునీరు, సాగునీరు,పై కావలి నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టి సంక్షేమము అభివృద్ధి వీటిపై సమీక్షిస్తామని ఆయన తెలిపారు. అంతేకాకుండా 13వ తేదీ సోమవారం జరిగిన ఎన్నికల్లో కావలి నియోజకవర్గం లో ఎన్నడూ లేని విధంగా పోలింగ్ శాతం పెరిగిందని. ఈ పోలింగ్ శాతం పెరుగుదల తెలుగుదేశం పార్టీ గెలుపుకు సూచనని తెలిపారు. కావలి పట్టణ ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఈ అరాచక పాలన ఎప్పుడు పోతుందా రామరాజ్యం ఎప్పుడు వస్తుందా... అని ఎదురు చూస్తున్నారని వారు తెలిపారు. కావలి తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి కావ్యరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు కావలి నియోజకవర్గం ఎండీఏ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యధిక ఓట్లతో అత్యధిక మెజార్టీతో గెలుస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కావలి పట్టణంలో ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్యఅత్యధిక మెజార్టీతో గెలుపు విశ్లేషకుల అంచనా.



**కావలి మేజర్ న్యూస్** :రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఆయన నారా చంద్రబాబు నాయుడు అక్కడ మెజార్టీతో గెలుస్తారని, రాష్ట్ర ప్రజలు మార్పును కోరుతున్నారని చంద్రబాబు నాయుడు పట్టం కట్టాలని ఇతర దేశాల్లో ఉండి ఇతర ప్రాంతాల నుండి అత్యధికంగా ఆంధ్రప్రదేశ్కు వచ్చి ఓట్లు వేయడం జరిగింది. అయితే ఎన్నడు లేని విధంగా పోలింగ్ శాతం పెరగడంతో రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి తప్పకుండా అవుతారని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అలాగే కావలి నియోజకవర్గంలో ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి కూడా అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని విశ్లేషకులు ప్రతిపక్షాలు ప్రజలు తెలిపారు. కావలి నియోజకవర్గం లో గత ఐదు సంవత్సరాలలో జరిగిన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు తరిమి కొడతారని రాక్షస పాలన పారద్రోలి మంచి పరిపాలన అందించే నాయకుడు కావాలని కావలి పట్టణంలో ప్రజలు కోరుకున్నారు. అదేవిధంగా ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిని కావలి నియోజకవర్గం లో కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటున్నట్లు, పోలింగ్ శాతం కూడా కావలి నియోజకవర్గం లో ఎన్నడు లేని విధంగా జరిగిందని ప్రజలు తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ రాష్ట్రంలో ప్రజలు మార్పును కోరుతూ నూతన ప్రభుత్వానికి స్వాగతం పలుకుతూ ,పాత ప్రభుత్వానికి బైబై చెప్తున్నారు. నూతన సంవత్సరంలో ప్రజలకు మంచి జరుగుతుందనే భావనతో ప్రజలు ఎదురుచూస్తున్నట్లు సమాచారం.

# నాయకుల భవిత ఈవీయంలో భద్రంగా



**వింజమూరు మేజర్ న్యూస్**ప్రస్తుతం రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకుల భవిష్యత్తు ఈవీఎం లో భద్రంగా దాచబడింది ఏప్రిల్ మూడవ తేదీ ఎన్నికల నోటిఫికేషన్ నుండి పోటీ చేసే అభ్యర్థులు అనేక విధాలుగా కష్టాలు పడి ఓట్లను అభ్యర్థించేందుకు ఎంతో కష్టపడ్డారు సుమారు 40 రోజులు రాత్రనకా పగలనకా నిద్రాహారాలు మానేసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పనిచేస్తూ తన ప్రచారాలను కొనసాగించారు ఒకవైపు ప్రచార వాహనాలతో ప్రచారం చేయిస్తూ ప్రచార రథాలపై నాయకులు గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తూ తన కార్యక్రమాలు నిర్వహించారు ఎంతో వేయ ప్రయాసలకు వచ్చి కష్టపడి పనిచేసి చివరకు సోమవారం ఎన్నికలు జరగా తమ భవిష్యత్తు ఫలితం ఎలా ఉంటుందోనని ఉత్కంఠ గా ఎదురు చూడాల్సి వస్తుంది గత ఎన్నికల్లో పోలిస్తే ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో పోలింగ్ శాతం గణనీయంగా పెరిగింది ఉదయగిరి నియోజకవర్గం అత్యధికంగా 83.64% గాక ప్రజలు స్వచ్ఛందంగా ప్రజాస్వామ్య బద్ధంగా తమ ఓటును వినియోగించుకోవాలని లక్ష్యంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు హైదరాబాదు బెంగళూరు చెన్నై విజయవాడ గుంటూరు వంటినగరాల నుండి ఓటర్లు వివిధ రకాల వాహనాలను ఉపయోగించుకొని గమ్యస్థానాలకు చేరుకున్నారు ఏ విధంగానైనా తమ ఓటును వేయాలనేటువంటి కోరికతో ఓట్లు వినియోగించుకున్నారు పోటీ అభ్యర్థులు ఈ పోలింగ్ శాతాన్ని పరిగణలోకి తీసుకొని విజయం తమదే అని అనుకుంటూ ఉత్సాహాన్ని కలిగి ఉన్నట్లు తెలుస్తోంది కానీ జూన్ నెల 4వ తేదీన అభ్యర్థుల భవిష్యత్తును ఈవీఎంలు తెలియజేయనున్నాయి అప్పటివరకు అందరం వేచి చూడాల్సి ఉంది



### ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదములు

### ఎన్డీఏ కూటమి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్థి కాకర్ల సురేష్

**వింజమూరు మేజర్ న్యూస్**ఎండను సైతం లెక్క చేయక పెద్ద ఎత్తున తరలివచ్చి, క్యూ లైన్ లో బారులు తీరి, ఎంతో సమయం వేచి ఉండి ఉదయగిరి అభివృద్ధి చెందాలి, అరాచక పాలన పోవాలి అనే ఒకే ఒక లక్ష్యంతో, నా మీద నమ్మకంతో ఎన్డీఏ కూటమికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలియ చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని విజయం వైపు అడుగులు వేసేలా ముందుకు నడిపించిన కూటమి నాయకులు, వారి మార్గదర్శకంలో నడిచి విజయానికి చేరువ చేసిన కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. అందరి సహకారంతో ఉదయగిరి అభివృద్ధికి కృషి చేస్తానని, ఉదయగిరి కి కాపు కాస్తానని తెలియజేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

### ఎన్నికల పోలింగ్ సరళి పై సమాచారం ఇవ్వని రెవెన్యూ అధికారులు

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :** మే 13వ తేదీ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సరళపై ఎప్పటికప్పుడు సమాచారం అందించవలసిన రెవిన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. తోటపల్లి గూడూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు సంబంధించి అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలపై పోలింగ్ శతాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు వెల్లడించడంలో మండల రెవెన్యూ అధికారులు విఫలమయ్యారు. పోలింగ్ శాతం పై తగిన సమాచారం ఇవ్వకపోవడంతో విలేకరులు బాగా ఇబ్బందులు పడ్డారు. రిటర్నింగ్ అధికారిగా ఉన్న తాసిల్దార్ రెండో రోజు కూడా సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. కేవలం సర్వేపల్లి మీడియా డిపిఆర్ఓ గ్రూప్ ద్వారా వచ్చిన సమాచారం పైనే ఆధారపడవలసిందే తప్ప స్థానిక రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి సమాచారం మీడియాకు అందకపోవడం విచారించదగ్గ విషయం.

## ఏఎస్ పేటలో 85% పోలింగ్

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్పేట మండలంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 85. 5% శాతం పోలింగ్ జరిగినట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు మండలంలో మొత్తం 27,643 మంది ఓటర్ల గాను 23,374 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు మండలంలో మొత్తం 38 పోలింగ్ కేంద్రాల ద్వారా ఓటు హక్కును ప్రజలు ఉపయోగించుకున్నట్లు తెలిపారు మండలంలోని 19 పంచాయతీల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి దూబగుంట పంచాయతీలో మొత్తం753 ఓటర్లకు గాను 695 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు అలాగే చోట భీమవరం పంచాయతీలో 1174 ఓటర్లకు గాను 985 గుడిపాడు పంచాయతీలో 2333 ఓటర్లకు గాను 2005 రాజవోలు పంచాయతీలో 1355 ఓటర్లకు గాను 1106 పొనుగోడు పంచాయతీలో 900 ఓటర్లకు గాను 776 అనుమసముద్రం పంచాయతీలో 2,593 ఓటర్లకు గాను 2198 ఓట్లు నమోదైనట్లు తెలిపారు అలాగే ఏఎస్ పేట పంచాయతీలో 4614 ఓటర్లకు గాను 3721 పందిపాడు పంచాయతీలో 591 ఓటర్లకు గాను 521 పెద్దఅబ్బిపురం పంచాయతీలో 1259 ఓటర్లకు గాను 1107 గుంపర్లపాడు పంచాయతీలో 1627 ఓటర్లకు గాను 1320 జమ్మవరం పంచాయతీలో 1369 ఓటర్లకు గాను 1174 కావలి ఎడవల్లి పంచాయతీలో 1808 ఓటర్లకు గాను 1508 ఓటు హక్కును వినియోగించుకున్నారు అలాగే వేల్పుల గుంట పంచాయతీలో 381 ఓటర్లకు 324 మంది అక్బరాబాదు పంచాయతీలో 613 కుగాను 529 చిరమణ పంచాయతీలో 1925 కు గాను 1642 హసనాపురం పంచాయతీలో 1647కు గాను 1440 కొండమీద కొండూరు పంచాయతీలో 655.కుగాను 556 కుప్పూరుపాడు పంచాయతీలో 483 కు గాను 404 శ్రీకొలను పంచాయతీలో 1563 కు గాను 1363 ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తాహసిల్దార్ తెలిపారు

### కావలి నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థికి అభినందనలు తెలిపిన వంటేరు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం ఎం డి ఏ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కావ్య కృష్ణారెడ్డి 25 నుంచి 30 వేల మెజార్టీ తప్పక వస్తుందని మాజీ శాసనసభ్యులు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన నివాసానికి వెళ్లిన మాట్లాడుతూ, కావలి నియోజకవర్గం ప్రజలు అత్యధిక ఓటర్లు పోలింగ్లో పాల్గొనడం గొప్ప విషయమని వారు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డికి ముందుగా శుభాకాంక్షలు తెలిపి ఆయన్ని అభినందించారు. కావలి నియోజకవర్గం లో గతం లో ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో నాకు 18,644 వేల మెజార్టీ వచ్చిందని ఇప్పుడైతే దగ్గుబాటి కృష్ణారెడ్డికి నాకు వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ సాధిస్తారని తన దీవాను వ్యక్తం చేశారు. కావలి పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ సౌమ్యుడు, విద్యావంతుడు, పారిశ్రామికవేత్త అయిన కావ్య కిష్టారెడ్డిని ప్రజలు ఆదరించి ఆశీర్వదించినందుకు మరొకసారి కావలి పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# కోవూరు నియోజకవర్గం

## ప్రశాంతి రెడ్డి విజయం ఖాయం.

### - మండల కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు.



**విడవలూరు మేజర్ న్యూస్.** కోవూరు టిడిపి అభ్యర్థిగా బరిలో నిలచిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయం దాదాపు ఖరారు అయిపోయిందని విడవలూరు మండల టిడిపి కన్వీనర్ చెముకుల శ్రీనివాసులు అన్నారు ఈ మేరకు విడవలూరు లోని టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కోవూరు నియోజకవర్గంలో సేవ చేసేటటువంటి అభ్యర్థులు ఉంటే మంచిదన్న ఆలోచనతో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని బరిలో నిలబడం జరిగిందన్నారు ఇప్పటికే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు వివిధ సేవా కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా చేయడం విధితమే అన్నారు దీనిని దృష్టిలో ఉంచుకొని నారా చంద్రబాబునాయుడు కోవూరు నియోజకవర్గంలో నుంచి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని బరిలో నిలిపి సేవ కు అంకితం చేయాలన్న మంచి ఆలోచన చేశారని గుర్తు చేశారు ఈనెల 13వ తేదీ జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విడవలూరు మండలంలో 40 వేల పైచిలుక ఓటర్లు ఉండగా అందరూ 78% ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు ఇందులో భాగంగా కేవలం విడవలూరు మండలం నుంచి దాదాపు 3,000 మెజార్టీ టిడిపి అభ్యర్థిగా ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఇందు కోసంగా మండలంలోని 14 పంచాయితీలలో ఉన్న టిడిపి కార్యకర్తలు నాయకులు ఎంతగానో కృషి చేశారని వారందరికీ అభినందనలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు గత 30 ఏళ్లగా టిడిపి అభ్యర్థి విషయానికి ఇంతగా కష్టపడిన దాఖలాలు లేవని అయితే ఈసారి మాత్రం చిన్న పెద్దాయన తేడా లేకుండా ప్రతి టిడిపి కార్యకర్త నాయకుడు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయానికి కృషి చేశారని గుర్తు చేశారు.

## కామాక్షితాయి ఆలయంలో సీల్ టెండర్లు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :**-మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి అమ్మవార్ల బ్రహ్మోత్సవ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లు చేయు నిమిత్తం మంగళవారం నాడు దేవస్థానం కార్యాలయం నందు దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి వారికి సమక్షంలో సీల్ టెండర్లు నిర్వహించుట జరిగినది. ఇందులో భాగంగా డ్రామా స్టేజ్ నిర్మించుట కళ్యాణ్ స్టేజి క్లాత్ పందిరి ఏర్పాటు గాను డి బాలాజీ సింగ్, బుచ్చిరెడ్డిపాలెం రూ. 64999/- , బ్యారికేడ్స్ గాను శ్రీ ఎస్ నవీన్, జొన్నవాడ వారు రూ. 13800/- ప్రాకార మండపం చుట్టూ క్లాత్ పందిరి బిట్టు ఒకటికి గాను వినాయక హైలెట్స్ అండ్ లైటింగ్, దువ్వూరు వారు రూ. 288/-, షామియా నాలు వంట పాత్రలు హైరర్స్ సరఫరా గాను కె మల్లికార్జున జొన్నవాడ వారు రూ. 18499/-, విద్యుత్ దీపాలంకరణ గాను వినాయక హైలెట్స్ అండ్ లైటింగ్, దువ్వూరు వారు రూ. 274500/-, ఫోటోలు వీడియోలు తీయట గాను డి హరి ప్రసాద్ కాగులపాడు వారు రూ. 70000/- లుగా తక్కువ టెండర్ కోట్ చేసి ఉన్నారు. రంగులు సున్నం వేయుట, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుట టెండర్లు వాయిదా వేయడం జరిగినది. ఈ సీల్డ్ టెండర్ లో దేవస్థాన సిబ్బంది, టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి నేస్తం తాటి ముంజలు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** వేసవి తాపానికి జనం అల్లాడిపోతున్నారు. పలు రకాల శీతల పానీయాలు సేవిస్తూ ఎండల దాటికి జనం ఉపశమనం దొరుకుతుందో అని వెతుకుతుంటారు. ఎండాకాలం ప్రజలు సూర్యుని వేడికి తట్టుకోలేరు. వేసవి నుండి ఉపశమనాన్ని కలిగించేవి తాటి ముంజలు అన్న సంగతి చాలామందికి తెలియని విషయమే అయితే వేసవి ఎండను ఉపశమనం పొందేందుకు తాటి ముంజల కోసం రెపరెప లాడుతున్నారు. ఈ వేసవికాలంలో ప్రజలు కష్టపడి తినేందుకు తాటి ముంజులు పుష్కలంగా లభించే స్టార్ట్ మంజులకు పట్టణాలు, పల్లెల ప్రాంతాలలో భలే గిరాకీ ఉంది. చాలా ప్రాంతాలలో తాటి ముంజలు అమ్ముతున్నారు. చలువచేసే, ఔషధ గుణాలు ఉంటాయని పూర్వీకులు పెద్దలు సైతం చెబుతున్నారు. అయితే వేసవికాలంలో లభించే ఔషధ గుణాలు కలిగిన తాటి ముంజులకు అలాగే తాటికల్లు కూడా విపరీతమైన గిరాకీ ఎక్కడపడితే అక్కడ పలు ప్రాంతాలలో రహదారులు పక్కనే తాటికల్లు అమ్మే వాళు ఎక్కువగా కనిపిస్తారు. అలవాటు ఉన్నవారు తాటికలు సేవించేందుకు ఈ వేసవి లో సీజన్లో పరుగులు తీస్తారు. ఒక విధంగా చెప్పుకోవాలంటే సీజన్లోనే లభించే తాటి ముంజలు నోట్లో వేసుకుంటే ఇష్టంగా కరిగిపోతాయి. అందుకని ఎండాకాలం ప్రారంభమైన తర్వాత తాటి ముంజలు మార్కెట్లో కనిపిస్తాయి. వీటిలో శరీరం చల్లపరిచే శరీరంలో కావలసిన శక్తిని ఇస్తాయి.

# బానుడు భగభగ/ నిర్మానుష్యంగా రోడ్లు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** రాటేస్తున్న ఎండలతో జనం బెంబేలు వడగాలులతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి 40 డిగ్రీలు సెంటీగ్రేట్ దాటేసిన ఉష్ణోగ్రతలు ఉదయం 10 గంటలకు రోడ్లన్నీ నిర్మానుషం.. ప్రచండ భానుడు భగభగలతో పాటు వేసవి వడగాలులు ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. 8 సంవత్సరాల తర్వాత మే నెలలో ఈ స్థాయి ఉష్ణోగ్రతలు వడ గాల్పులు నమోదు కాలేదు అని చెప్పొచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో రికార్డ్ స్థాయిలో 40 సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతను దాటేలా ఎండలు మండుతున్నడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇంటి గోడలు వస్తువులతో సహా దేనిని ముట్టుకున్న వేడికి చుర్రుమనిపిస్తున్నాయి. ఉదయం 10 గంటలకు రోడ్లన్నీ నిర్మాణస్యంగా దర్శనమిస్తుండగా తప్పని పరిస్థితుల్లో బయటకు వచ్చే ప్రజలు విద్యార్థులు ఎండ దెబ్బకు హడలిపోతున్నాకరు. వేసవి నుండి ఉపశమనానికి పుచ్చకాయలు కొబ్బరి బొండాలు చెరకు పళ్ళరసాలు మజ్జిగ ప్యాకెట్లు ఆశ్రయిస్తున్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలంలో బానుడు ప్రతాపానికి జనం అల్లాడిపోతున్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఇంట్లో నుంచి అడుగు తీసి బయట పెట్టాలంటే ప్రజలు భయపడి పోతున్నారు. వేడి గాలులతో అల్లాడిపోతున్న జనం ఉదయం 10 దాటితే రోడ్లపైకి వచ్చేందుకు జనం భయపడిపోతున్నారు. అనేక చోట్ల వృద్ధులు పిల్లలు వడగాలులకు గురవుతుండడం కనిపిస్తుంది. మండలంలో భానుడి భగభగలతో ఎండలు మండుతున్నాయి. అంతకు అంత పెరుగుతున్న ఎండల వేడితో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 8 గంటల నుంచి సూర్యుడు తన ప్రతాపం చూపుతున్నారు. అధికంగా ఎండా వేడి ఉక్కపోత ఉండడంతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. మరోవైపు వేడి గాలులు వీస్తునడంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. ఉదయం 10 గంటల తర్వాత రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. కర్ఫ్యూ విధించినట్లుగా రోడ్లన్నీ కనిపిస్తున్నాయి. ఎండ వేడిమికి వృత్తిదారులు తమ పనులు చేయలేకపోతున్నారు. ప్రయాణికులు వాహనదారులు కూడా రాకపోకలు సాగించలేకపోతున్నారు. 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# రాష్ట్ర ఎన్నికల చరిత్రలో ఈరోజు ఒక ప్రత్యేకమైన రోజు




**వింజమూరు మేజర్ న్యూస్** ఓటు వేయడానికి ప్రజలు చూపించిన ఉత్సాహం, వారిలో వెల్లివిరిసిన చైతన్యం చూసాక కొత్త చరిత్రకు ఇది శ్రీకారం అనిపించిందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకపాటి శాంతి కుమారి తెలిపారు అరాచకానికి ముగింపు పలికి ప్రజాస్వామ్య పాలన సాధించుకోవాలనే కసి పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ప్రతి ఓటరు లోనూ స్పష్టంగా కనిపించింది. ఒకే రకమైన సంకల్పంతో ఓటు వేయడానికి వందల, వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చారు ప్రజలు. ఆర్థిక భారాన్ని, ఎండ వేడిమిని, ప్రయాణ కష్టాన్ని ఓర్చుకుని రాష్ట్రం కోసం పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చిన ప్రతి ఓటరుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఓటమి భయంతో భయోత్పాతం సృష్టించి పోలింగ్ ను తగ్గించడానికి వైసీపీ నేతలు హింసకు పాల్పడినా ఎక్కడా వెనక్కి తగ్గని ఓటరు ధైర్యానికి వందనం. ఇప్పటి వరకు ఉన్న పరిస్థితులు చూస్తే 80 శాతానికి పైగా పోలింగ్ నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది శుభసూచకం. రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా కలిసివచ్చిన మూడు పార్టీలను అర్థం చేసుకుని ఆదరించిన రాష్ట్ర ప్రజలకు, నెల్లూరు జిల్లా ప్రజలకు ముఖ్యంగా ఉదయగిరి, ఆత్మకూరు నియోజవర్గాల ప్రలకు ధన్యవాదాలు. రాష్ట్రానికి ఇకపై అన్నీ మంచి రోజులే. ఏపీ ప్రజల స్ఫూర్తికి మరోమారు ధన్యవాదాలు... అభినందనలు తెలిపారు

## ఎన్నికల లెక్కింపు నియమావళి పై అవగాహన

### -ఈవీఎం ప్యాడ్ల ను పరిశీలించిన పలువురు టిడిపి నాయకులు

### -తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గం తరపున హాజరైన విజయభాస్కర్ రెడ్డి,జలీల్



**నెల్లూరు సిటీ( మేజర్ న్యూస్)**సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా ఎన్నికల ప్రధానాధికారి హరి నారాయణ, అబ్జర్వర్ నితిన్ సింగ్ పలువురు ఉన్నతాధికారులు స్థానిక కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

వచ్చే నెల నాలుగో తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ నగర అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తరపున వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, అబ్దుల్ జలీల్, పిట్టి సత్య ప్రసాద్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగాజిల్లా ఎన్నికల ప్రధానాధికారి నారాయణన్, సార్వత్రిక ఎన్నికల అబ్జర్వర్ నితిన్ సింగ్, నెల్లూరు నగర కమిషనర్ వికాస్ మరమత్ తదితర ఉన్నతాధికారుల సమక్షంలో నెల్లూరు నగర నియోజకవర్గం కు ఎన్నికల కి సంబంధించిన వివిధ అంశాలను తెలియజేశారు. అనంతరం ఈవీఎం ప్యాడ్స్ ను కళాశాల నార్త్ బ్లాక్ లోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే ప్రక్రియను పార్టీ నాయకుల సమక్షంలో నిర్వహించారు.

# ఆత్మకూరులో ఆనరావిక్రంల మధ్య హెూరాహెూరీ





**-బ్యాలెట్‌బాక్సుల్లో భవితవ్యం**

**-జూన్4న ఓట్లలెక్కింపు**

**-ఎక్కడచూసినా లెక్కలేలెక్కలు**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల పోరు హెూరీహెూరీగా, నువ్వానేనా అన్న చందంగా తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిల మధ్య ఉత్కంఠభరింతగా సాగింది.గత నెలరోజులుగా ఇరువురు అభ్యర్థులు తమ మందీమార్బలంతో ఎన్నికల ప్రచారాలు సాగించడం, చివరిదశలో ఎవరికితోచినవిధంగా వారు ఓటర్లను ప్రలోభపెట్టే ప్రయత్నాలు సాగించారు. సోమవారం పోలింగ్ ప్రక్రియ పూర్తయింది. ఈదపా అధికశాతం పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 2,15,401మంది ఓటర్లుండగా 1,79,829మంది తమ ఓటును వినియోగించుకున్నారు. 83.49శాతం పోలింగ్ నమోదైంది. అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు బ్యాలెట్‌బాక్సుల్లో భద్రపరిచారు. ఆ బాక్సులు నెల్లూరులోని ప్రియదర్శిని కాలేజికి చేరుకొని స్ట్రాంగ్‌రూముల్లో భద్రంగా దాగిఉన్నాయి. జూన్4వతేదీన ఓట్లలెక్కింపు జరుగనుండగా ఈలోగా అభ్యర్థులు, ఆయా పార్టీల శ్రేణులు, సాధారణ ప్రజలు కూడా ఎవరికి ఎన్ని ఓట్లు మండలాలవారీగా లభించనున్నాయి, ఎవరిని విజయం వరించనుందని లెక్కలు వేసుకుంటున్నారు. ఈదపా తెలుగుదేశం, వైసిపి అభ్యర్థుల మధ్య పోటీ నువ్వానేనా అన్న చందంగా జరిగింది. రెండేళ్ళ క్రితమై అన్న మేకపాటి గౌతంరెడ్డి మృతితో జరిగిన ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించిన మేకపాటి విక్రమ్‌రెడ్డి ఈరెండేళ్ళలో నిత్యం వివిద పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలతో ప్రజాక్షేత్రంలో ఉండడం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమపథకాల ప్రయోజనాలు పొందిన ప్రజలు తమను ఆదరిస్తారని భావించడంతో విగ్రకమ్‌రెడ్డి విజయం పట్ల విశ్వాసంగా ఉన్నారు. కాగా గతంలో ఆత్మకూరు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా వ్యవహరించిన సమయంలో దాదాపు 3600కోట్లరూపాయలతో అనూహ్యంగా అభివృద్ధి సాధించిన ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేస్తుండగా ప్రభుత్వం పై అన్నివర్గాల్లో ఉన్న వ్యతిరేకత, గతంలో సాధించిన అభివృద్ధితో ఉన్న వ్యక్తిగత ఆదరణ తదితరాలతో ఆనం విజయంపట్ల అత్యంత విశ్వాసంతో ఉన్నారు. ప్రచారం సందర్భంగా వైసిపికి చెందిన పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తెలుగుదేశంలో చేరి ఆనంకు మద్ధతుగా నిలిచారు. దాంతో బాగా ఇబ్బందికరంగా ఉన్న తెలుగుదేశం బాగా బలం పుంజుకొంది. నేతలు వెళ్ళినా ప్రజల ఆదరణ తమకేనని మేకపాటి భావిస్తున్నారు. పోలింగ్ వాతం పెరగడం తమకు అనూకూలం అంటే తమకే అనుకూలమని ఇరుపార్టీల వారు భావిస్తున్నారు. మొత్తం 13మంది ఎన్నికల బరిలో ఉన్నా ప్రధానంగా తెలుగుదేశం,వైసిపిల మద్యే ప్రధాన పోటీ నెలకొంది. నియోజకవర్గంలోని ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు,ఏఎస్‌పేట, అనంతసాగరం, మర్రిపాడు,చేజర్ల,సంగం మండలాల్లో తమ అభ్యర్థికి మెజారిటీ లభిస్తుందని వైసిపి శ్రేణులు, ఈ ఎన్నికల్లో తమ ఆదరణ మరింతగా పెరిగిందని తమకే మెజారిటీ లభిస్తుందని టిడిపి శ్రేణులు చర్చించుకుంటున్నారు. మండలాల వారీగా ఎవరికెన్ని ఓట్లు రానున్నాయి అనే విషయమై ఆసక్తికరమైన చర్చలు జరుగుతున్నాయి. ఇవిఎంలు జూన్4న ఓపెన్‌చేసి ఓట్లలెక్కింపు జరిపితే ఎవరి అంచనాలు నిజమవుతాయా అనేది వెల్లడికావాల్సి ఉంది. ఈలోగా ఎక్కడబట్టినా ఎక్కడచూసినా ఈ ఎన్నికలు, ఓట్లు గురించే ఆసక్తికరంగా ముమ్మరంగా చర్చలు సాగుతున్నాయి. ఈచర్చలు, విజయావకాశాలపై విశ్వాసాలు తదితరాలన్నింటికి జూన్4వతేదీన తెరపడనుంది. అప్పుదాకా ఈ లెక్కలచర్చలు సాగాల్సిందే.

# అనంతసాగరంలో 83 శాతం పోలింగ్

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 83% పోలింగ్ జరిగింది. ఇసుకపల్లి పంచాయతీ మండలంలోని 92 శాతంతో మొదటి స్థానంలో ఉండగా, అనంతసాగరం 76% మాత్రమే పోలింగ్ జరిగింది. మండలంలో మొత్తం 35702 ఓటర్లు ఉండగా, 29758 మంది తమ హక్కును వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లు 14,693, పురుషులు 15064 మంది ఓటు వేశారు. ఓటింగ్ సరళిని గమనిస్తే ఎక్కువ పోలింగ్ బూత్ లలో నిశ్శబ్ద ఓటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏ పార్టీకి ఓటర్లు స్పష్టమైన మెజారిటీ ఇచ్చారు అన్న విషయంపై నేతల్లో సందిగ్ధత నెలకొంది. మండల కేంద్రమైన అనంతసాగరంలో ఈసారి తక్కువ ఓటింగ్ జరగడం ఆయా పార్టీల అంచనాలను తలకిందులు చేస్తోంది.

# ఆత్మకూరులో గంటగంటకూ పెరిగిన పోలింగ్

**-83.49శాతం నమోదు**

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో సోమవారం సార్వత్రికఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరుగగా గంటగంటకూ పోలింగ్ శాతం పెరగసాగింది. సోమవారం ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రక్రియను సిబ్బంది ప్రారంభించారు. ఈదపా పోలింగ్ తక్కువగా ఉంటుందని అందరూ భావించగా ఉదయం ప్రారంభం లో మందకొడిగా ఉన్నా అనంతరం అధికంగా పోలింగ్‌కు ఓటర్లు తరలివచ్చారు. పోలింగ్‌కేంద్రాలవద్ద మహిళా ఓటర్లు అధికంగా కన్పించారు.ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా 9గంటలకు 8శాతం ఓటింగ్ నమోదైంది. 11గంటలకు 15.62శాతం, మధ్యాహ్నం 1గంటకు 41.08శాతం, 3గంటలకు 57.06శాతం, 5గంటలకు 67.21శాతంగా పోలింగ్ నమోదైంది. ఆరుగంటలవరకు జరిగిన పోలింగ్ నమోదు శాతం అధికారికంగా ప్రకటించేందుకు పొద్దుపోయేంతవరకు ఓటర్లు బారులుతీరి ఉండడంతో ఆలస్యమైంది. 6గంటలకు నియోజకవర్గంలో 83.49శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె.మధులత పేర్కొన్నారు.నియోజకవర్గంలో మొత్తం 2,15,401మంది ఓటర్లుండగా 278పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.అందరూ ఓటును వినియోగించుకోవాలని అధికారులు కళాజాత, సదస్సులు నిర్వహించి ముమ్మర ప్రచారం గావించడం ఒక ఎత్తుకాగా ప్రధానంగా ఇరుపార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు తమ పరిధిలో ఇంటింటికెళ్ళి ఓటర్లను పోలింగ్‌కేంద్రాలకు తరలించేందుకు యత్నించారు. పోలింగ్ సందర్భంగా ఆటోలు కూడా ఏర్పాటు చేసి ఓటర్లను తరలించసాగారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండేలా పటిష్టంగా ఏర్పాట్లు గావించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వచ్చినవారిచేత ఓట్లు వేయించారు. పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల ఇవిఎంలు మొరాయించగా ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉన్న వాటిని వినియోగించి పోలింగ్‌కు అంతరాయం లేకుండా చేశారు. ఆదూరుపల్లి, చుంచులూరు, చేజర్ల, చెన్నవరప్పాడుల్లో స్వల్ప వాగ్వివాదాలు జరిగి కొద్దిసేపట్లోనే సమసిపోయాయి. నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,15,401మందికిగాను 1,79,829మంది ఓటును వినియోగించుకున్నారని ఆర్వో మధులత పేర్కొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

**ఆత్మకూరులో 83.49శాతం పోలింగ్**

**-అత్యదికం చేజర్లమండలం**

**-అత్యల్పం ఆత్మకూరు మండలం**




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో 1,79,829మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,15,401మంది ఓటర్లుండగా 278పోలింగ్ కేంద్రాల ద్వారా పోలింగ్ నిర్వహించారు. మర్రిపాడు మండలంలో 35364మందికిగాను 28921మంది(81.78శాతం) ఓటును వినియోగించుకున్నారు. అనంతసాగరం మండలంలో మొత్తం 35702మందికిగాను 29758మంది(83.35 శాతం) ఓటును వినియోగించుకున్నారు. ఆత్మకూరు మండలంలో 52981 మందికిగాను 42894మంది(80.96శాతం) ఓటును వినియోగించుకున్నారు. ఏఎస్‌పేట మండలంలో 27643మందికిగాను 23374మంది(84.56శాతం) ఓటును వినియోగించుకున్నారు. సంగం మండలంలో 35824మందికిగాను 30210మంది (84.33శాతం) ఓటును వినియోగించుకున్నారు. చేజర్ల మండలంలో 27887మందికిగాను 24672మంది(88.47శాతం) ఓటును వినియోగించుకున్నారు. మండలంలో 1,05,815మంది పురుషులుగా ఓటర్లుకాగా 88854మంది ఓటును వినియోగించుకున్నారు. 1,09,578మంది మహిళా ఓటర్లుకాగా 90974మంది ఓటును వినియోగించుకున్నారు. ఇతర ఓటర్లు 8మందికాగా ఒక్కరు ఓటును వినియోగించుకున్నారు.

## సోమశిల ప్రాజెక్టు కాలనీలో మంచినీటి ఇక్కట్లు

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం సోమశిల లోని ప్రాజెక్ట్ క్యాంప్ కాలనీలో రెండు రోజులుగా మంచినీరు రాక కాలనీవాసులు ఇక్కట్లు పడుతున్నారు. నీటిని సరఫరా చేసే మోటార్లు మరమత్తులకు గురి కావడంతో త్రాగునీటి కష్టాలు మొదలయ్యాయి. మోటార్లను సిద్ధం చేయాలంటే మరో రెండు రోజులు సమయం పట్టనుంది. దీనితో ప్రాజెక్ట్ వాసులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. గతంలోనూ చేసిన మరమ్మత్తు పనులకు నేటికీ బిల్లులు రాకపోవడంతో క్యాంపు కాలనీ జే.ఈ లు భారం మోసేందుకు ఆసక్తి కనపరచడం లేదు.ం

## ఓటర్ మహాశయులకు నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన మేకపాటి



**వింజమూరు మేజర్ న్యూస్**సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగినందుకు అందుకు సహకరించిన ఓటర్ మహాశయులకు ఉదయగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు కర్తవ్యం దీక్ష తో బాధ్యతాయుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా తమ ఓటును వినియోగించుకునేందుకు ఓటర్లు ఎండను సైతం లెక్కచేయక దీక్షగా ఉండి ఓర్పు సహనం సంయమనం పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇన్నాళ్లు పార్టీ కోసం కష్టించి పనిచేస్తూ నా వెన్నంటే ఉండి నన్ను ప్రోత్సహిస్తూ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి వైసీపీ నాయకులకు కార్యకర్తకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు